**ప్రధాన మంత్రి భూటాన్ పర్యటన (నవంబర్ 11-12, 2025)**

నవంబర్ 08, 2025

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 11-12 నవంబర్ 2025 మధ్య భూటాన్ పర్యటన నిర్వహిస్తారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య స్నేహం మరియు సహకారం యొక్క ప్రత్యేక సంబంధాలను బలోపేతం చేయడానికి సహాయ పడుతుంది మరియు సాధారణ ద్వైపాక్షిక ఉన్నత-స్థాయి మార్పిడిల సంప్రదాయాన్ని కొనసాగిస్తుంది.

2.పర్యటన సమయంలో, ప్రధాన మంత్రి భూటాన్ రాజు గౌరవనీయులైన జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్‌తో భేటీ అవుతారు, మరియు ఇరువురు నాయకులు భారత ప్రభుత్వం మరియు భూటాన్ రాజ ప్రభుత్వం సంయుక్తంగా అభివృద్ధి చేసిన 1020 మెగావాట్ల పునాత్సాంగ్‌చు-II హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారు. నాల్గవ భూటాన్ రాజు అయిన గౌరవనీయులైన జిగ్మే సింగ్యే వాంగ్‌చక్ యొక్క 70వ పుట్టినరోజు వార్షికోత్సవ వేడుకలకు ప్రధాన మంత్రి హాజరవుతారు.ప్రధాన మంత్రి భూటాన్ ప్రధాన మంత్రి గౌరవనీయులైన శ్రీ షెరింగ్ టోబ్గేతో కూడా భేటీ అవుతారు.

3. భారతదేశం నుండి తీసుకువచ్చిన బుద్ధ భగవానుడి పవిత్ర పిప్రహ్వా అవశేషాల ప్రదర్శన ప్రధాన మంత్రి పర్యటన ఏకకాలంలో జరిగాయి. ప్రధానమంత్రి థింపులో తాషిచో జోంగ్ లోని పవిత్ర అవశేషాలకు ప్రార్థనలు అర్పిస్తారు మరియు భూటాన్ రాజప్రభుత్వం నిర్వహించిన ప్రపంచ శాంతి ప్రార్థన ఉత్సవంలో కూడా పాల్గొంటారు.

4.భారతదేశం మరియు భూటాన్ ధృడమైన పరస్పర నమ్మకం, విశ్వాసం మరియు గౌరవం ద్వారా గుర్తించబడిన ప్రత్యేకమైన మరియు అనుకరణీయమైన భాగస్వామ్యాన్ని పంచుకుంటాయి.భాగస్వామ్య ఆధ్యాత్మిక వారసత్వం మరియు ప్రజల మధ్య ప్రేమపూర్వక సంబంధాలు ప్రత్యేక భాగస్వామ్యానికి ప్రతీక.ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత మెరుగుపరచడానికి మరియు బలోపేతం చేయడానికి గల మార్గాల పై చర్చించడానికి మరియు పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ మరియు విస్తృత సమస్యల పై

అభిప్రాయాలను మార్పిడి చేయడానికి ప్రధాన మంత్రి యొక్క పర్యటన ఇరు పక్షాలకు ఒక అవకాశాన్ని అందిస్తుంది.

న్యూ ఢిల్లీ

నవంబర్ 08, 2025